ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.26.06.2025 సమయం.19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. నిన్న ప్రయోగించిన ఆక్సియం 4 స్పేస్ ఎక్స్ డ్రాగన్ - అంతరిక్ష నౌక ఈ సాయంత్రం అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంతో అనుసంధానమై - చరిత్ర సృష్టించింది.
2. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ISS)తో విజయవంతంగా అనుసంధానమైనందుకు భారత వ్యోమగామి గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లాను, ఆక్సియం-4 మిషన్ బృందాన్ని కేంద్ర శాస్త్ర సాంకేతిక మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అభినందించారు.
3. హిందీ ఇతర భారతీయ భాషలకు సహచర భాషగా ఉందని, దానిని ఇతర భాషలకు ప్రత్యర్థిగా పరిగణించరాదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు.
4. ద్విచక్ర వాహనాలపై టోల్ పన్ను విధిస్తున్నట్లు మీడియాలో వచ్చిన వార్తలను రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తోసిపుచ్చారు.

-------------------------

**EVE AXIOM-DOCKED**

భారత వ్యోమగామి వైమానిక దళం గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లాతో సహా ఆక్సియం-4 సిబ్బందిని అంతరిక్షంలోకి తీసుకెళ్లిన స్పేస్ ఎక్స్ డ్రాగన్ - అంతరిక్ష నౌక ఈ సాయంత్రం అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంతో అనుసంధానమై - చరిత్ర సృష్టించింది. దీనితో 41 సంవత్సరాల తర్వాత మన దేశం నుండి అంతరిక్షంలోకి ఒక వ్యోమగామిని తీసుకువెళ్లినట్లైంది. 1984లో మొదటి సారిగా మన దేశం తరపున రాకేష్ శర్మ అంతరిక్షంలోకి వెళ్లిన తర్వాత, శుక్లా అంతరిక్షంలోకి వెళ్లిన రెండవ భారతీయుడుగా ఖ్యాతి గడించారు. అమెరికా, భారత్,

పోలాండ్, హంగేరీ నుండి నలుగురు వ్యోమగాములు అంతరిక్షం కేంద్రంలో - 14 రోజుల పాటు శాస్త్రీయ పరిశోదనలు చేస్తారు. ఈ సందర్భంగా శుభాంషు శుక్లా మాట్లాడుతూ.....

**BYTE-SHUKLA**

**NSD**

----------------------

## AXIOM - JITENDRA SINGH

ఆక్సియం-4 వ్యోమగామి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ISS)తో విజయవంతంగా అనుసంధానమైనందుకు భారత వ్యోమగామి గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లాను, ఆక్సియం-4 మిషన్ బృందాన్ని కేంద్ర శాస్త్ర సాంకేతిక మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియా తో మాట్లాడుతూ... ఈ దృశ్యం కోసం ప్రపంచం ఉత్సాహంగా ఎదురుచూసిందని అన్నారు. ఈ మిషన్‌లో భారత్ కీలక పాత్ర పోషించనుందని చెప్పారు. జీవ శాస్త్రాలకు సంబంధించిన అంశాలు, ఆవాసాల సామర్థ్యాన్ని, సూక్ష్మ గురుత్వాకర్షణను, అంతరిక్షంలో మానవ శరీరధర్మ శాస్త్రంపై వివిధ ప్రభావాల తదితర అంశాలపై పరిశోధించడానికి ఈ అంతరిక్ష యాత్ర చేపట్టినట్లు మంత్రి చెప్తూ....

**SB - JITENDRA SINGH**

**NSD**

----------------------

## MEA-BRIEFING

షాంఘై సహకార సంస్థ (SCO) రక్షణ మంత్రుల సమావేశంలో పాల్గొన్న సభ్య దేశాలు ఉమ్మడి ప్రకటనను ఆమోదించలేదని విదేశాంగ శాఖ తెలిపింది. కొన్ని సభ్య దేశాలు కొన్ని అంశాలపై ఏకాభిప్రాయానికి రాలేకపోయాయని, అందువల్ల ఈ పత్రం ఖరారు కాలేదని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈరోజు న్యూఢిల్లీలో విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మీడియాతో మాట్లాడుతూ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ SCO రక్షణ మంత్రుల

సమావేశంలో పాల్గొన్నారని అన్నారు. ఉగ్రవాదం పట్ల గల ఆందోళనలు, ఉగ్రవాదాన్ని పత్రంలో ప్రతిబింబించాలని మన దేశం కోరుకుంటున్నదని, ఇది ఒక ప్రత్యేక దేశానికి ఆమోదయోగ్యం కాలేదని ఆయన అన్నారు.

**S/B- Randhir Jaiswal**

కాగా ఆపరేషన్ సింధు గురించి జైశ్వాల్ మాట్లాడుతూ.. ఇరాన్ నుండి మూడు వేల 426 మంది భారతీయులను, ఇప్పటివరకు ఇజ్రాయెల్ నుండి 818 మంది భారతీయులను స్వదేశానికి తరలించడం జరిగిందని చెప్పారు.

**NSD**

-----------------------

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

-----------------------------

## SHAH - HINDI LANGUAGE

హిందీ ఇతర భారతీయ భాషలకు సహచర భాషగా ఉందని, దానిని ఇతర భాషలకు ప్రత్యర్థిగా పరిగణించరాదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. భాష కేవలం కమ్యూనికేషన్ మాధ్యమం మాత్రమే కాదని, ఒక జాతి ఆత్మగా భావించాలని ఆయన అన్నారు. కొత్తఢిల్లీలో అధికారిక భాషా విభాగం స్వర్ణోత్సవంలో అమిత్ షా మాట్లాడుతూ... భాషలు సజీవంగా అభివృద్ధి చెందేలా ఉంచాల్సిన అవసరం ఎంతో ఉందని చెప్పారు. ప్రజలు మాట్లాడే భాషలోనే ప్రభుత్వ పరిపాలన సాగాలని అన్నారు. JEE, NEET, CUET లను ఇప్పుడు 13 భాషలలో పరీక్షిస్తున్నామని మంత్రి చెప్పారు. ఈ రోజు 95 శాతం మంది అభ్యర్థులు తమ మాతృభాషలోనే కానిస్టేబుల్ పరీక్ష రాస్తున్నారని అమిత్ షా అన్నారు.

**Byte - Amit Shah**

**NSD**

----------------------

**GADKARI TOLL TAX**

ద్విచక్ర వాహనాలపై టోల్ పన్ను విధిస్తున్నట్లు మీడియాలో వచ్చిన వార్తలను రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ త్రోసిపుచ్చారు. అటువంటి నిర్ణయం ఏది ప్రతిపాదించలేదని గడ్కరీ సామాజిక మాధ్యమంలో తెలిపారు.  ద్విచక్ర వాహనాలకు టోల్ పన్నుపై పూర్తి మినహాయింపు కొనసాగుతుందని అన్నారు. కొన్ని మీడియా సంస్థలు ద్విచక్ర వాహనాలపై టోల్ పన్ను విధిస్తున్నట్లు తప్పుదారి పట్టించే వార్తలను వ్యాప్తి చేస్తున్నాయని ఆయన ధ్వజమెత్తారు. నిజం తెలియకుండా తప్పుదారి పట్టించే వార్తలను వ్యాప్తి చేయడం ద్వారా సంచలనం సృష్టించడం ఆరోగ్యకరమైన జర్నలిజానికి సంకేతం కాదని కూడా గడ్కరీ స్పష్టం చేశారు.

**NSD**

----------------------

**VAISHNAW - TRAIN**

కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ తో కలిసి ఈరోజు గ్వాలియర్-బెంగళూరు ఎక్స్ ప్రెస్ రైలును ప్రారంభించారు. ఈ రైలు ప్రతి శుక్రవారం గ్వాలియర్ నుండి నడవనుండగా ఆదివారం బెంగళూరు నుండి నడుస్తుంది. జూన్ 29న బెంగళూరు నుండి అలాగే జూలై 4న గ్వాలియర్ నుండి రెగ్యులర్ సర్వీసులు ప్రారంభమవుతాయి. కాగా వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ఈ కార్యక్రమంలో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ పాల్గొంటూ, ఈ రైలు ప్రారంభంతో గ్వాలియర్, గుణ, భోపాల్ ప్రజలు చాలా ప్రయోజనాలను పొందుతారని అన్నారు. మధ్యప్రదేశ్‌లో రైల్వేల అభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అనేక కార్యక్రమాలు చేపట్టారని అశ్విని వైష్ణవ్ హైలైట్ చేశారు.

**NSD**

----------------------

**SHIVRAJ SINGH-INDORE**

కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈరోజు ఇండోర్‌లోని సోయాబీన్ ఇన్‌స్టిట్యూట్ నుండి పంటల వారీగా-రాష్ట్రాల వారీగా సమావేశాలను ప్రారంభించారు. ఇండోర్‌లోని భారత వ్యవసాయ పరిశోధన ఇన్‌స్టిట్యూట్ కు చెందిన జాతీయ సోయాబిన్ పరిశోధన సంస్థలో సోయాబీన్ ఉత్పత్తికి సంబంధించి నిర్వహించిన సమీక్షా సమావేశంలో, వర్క్ షాప్‌లో కేంద్ర మంత్రి పాల్గొన్నారు. రాజస్థాన్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ వ్యవసాయ మంత్రులు, వివిధ రాష్ట్రాల సీనియర్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. దేశంలో సోయాబీన్ ఉత్పత్తి, దాని నాణ్యతపై వర్క్ షాప్‌లో చర్చలు జరుగుతున్నాయి.

ఇటీవల నిర్వహించిన 'వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్' అనుభవాలను ముందుకు తీసుకెళ్తూ, ప్రధాన పంటలపై ప్రత్యేక సమావేశాలను నిర్వహించాలని కేంద్ర వ్యవసాయ మంత్రి నిర్ణయించారు. రాబోయే రోజుల్లో, ప్రాధాన్యత ఆధారంగా వివిధ రాష్ట్రాల్లో సమావేశాలు నిర్వహించనున్నారు.

**NSD**

----------------------

**DAY IMD - WEATHER**

రాబోయే మూడు నుండి నాలుగు రోజుల్లో ఉత్తర రాజస్థాన్, పంజాబ్, హర్యానా ఢిల్లీలలోని కొన్ని ప్రాంతాలలోకి రుతుపవనాలు ప్రవేశిస్తాయని భారత వాతావరణ శాఖ (IMD) తెలిపింది. కేరళ, దక్షిణ ఇంటీరియర్ కర్ణాటకలో భారీ వర్షాలు కురుస్తాయని రెడ్ అలర్ట్ జారీ చేశారు. మధ్యప్రదేశ్, గుజరాత్, తూర్పు రాజస్థాన్‌లలోకి రుతుపవనాలు చురుకుగా ప్రవేశిస్తున్నాయని ఐఎండీ సీనియర్ శాస్త్రవేత్త R K జెనామణి ఆకాశవాణికి తెలిపుతూ.....

**S/B- R K JENAMANI**

**NSD**

----------------------

**GAURAV** **EP-II**
**26.06.2025**

**EVE AXIOM-DOCKED**

India created history as the SpaceX Dragon spacecraft, carrying the Axiom-4 crew, including Indian Air Force Group Captain Shubhanshu Shukla, gently docked with the International Space Station (ISS) at 4 this afternoon. With this, India has an astronaut in space after 41 years. Lucknow-born Shukla is also the second Indian in space, following Rakesh Sharma's flight in 1984. This historic mission carries four astronauts from the US, India, Poland, and Hungary, to the ISS for a 14-day scientific expedition in Low Earth Orbit (LEO), docked with the Harmony module's space-facing port. The Axiom-4 mission is not just a scientific feat but a testament to India's rising stature as a global technology powerhouse. It reinforces the nation's capability to lead space innovation, promote sustainability, and contribute meaningfully to global missions.

Shukla will conduct pioneering experiments related to food and space nutrition. These experiments, developed under a collaboration between ISRO and the Department of Biotechnology (DBT), with support from NASA, aim to enhance understanding of sustainable life-support systems, a crucial aspect of future long-duration space travel. The research will also study the effects of microgravity and space radiation on edible microalgae, a nutrient-rich, high-potential food source for future space missions. The experiment will evaluate key growth parameters and examine transcriptomic, proteomic, and metabolomic changes in different algal species in space compared to their behavior on Earth.

**Singhal/IANS/1645 hrs**

**GAURAV** **EP-I** **26.06.2025**

**AXIOM - JITENDRA SINGH**

Minister of Science and Technology, Dr Jitendra Singh has congratulated Indian Air Force Group Captain Shubhanshu Shukla and the Axiom-4 mission team for their successful docking at the International Space Station (ISS). Talking to media, Dr Singh said that Shubhanshu Shukla stands at the threshold entrance of ISS, waiting to step in for a 14

day sojourn as the world watches with excitement and expectation.

Highlighting India's crucial role in the mission, the Minister remarked that it has been trusted to perform the crucial parts of the expedition, particularly those related to life sciences, exploring the potential of any habitat, micro-gravity and various impacts to human physiology in space. He added that this will have critical bearing on all the future expedition across the world.

**[ SB - Jitendra Singh / DD News ]**

**<><>ADARSH/1646 HRS**

**GAURAV** **EP-I**
**26.06.2025**
**MEA-BRIEFING**

The External Affairs Ministry has said that member countries participating in the Shanghai Cooperation Organisation (SCO) Defence Ministers' meeting could not adopt a joint statement. It said, certain member countries could not reach consensus on certain issues, and hence, the document could not be finalised. Briefing media in New Delhi today, External Affairs Ministry Spokesperson Randhir Jaiswal said, Defence Minister Rajnath Singh participated in the defence ministers' meeting of the SCO. He said, India wanted concerns and terrorism reflected in the document, which was not acceptable to one particular country. He said, the Defence Minister called upon member countries to come together to fight terrorism in all its forms and manifestations.

**(S/B- Randhir Jaiswal)**

Speaking on the Operation Sindhu, Mr. Jaiswal said, three thousand 426 Indians have been evacuated from Iran, and 818 Indian nationals from Israel so far. He said, India wants to thank the Iranian government for opening their airspace.

**(S/B- Randhir Jaiswal)**

On India-Canada relations, MEA Spokesperson said, Prime Minister Narendra Modi held a bilateral meeting with the Prime Minister of Canada Mark Carney on the sidelines of the G7 Summit in Kananaskis, Alberta recently. During the meeting, both sides agreed to take calibrated and constructive steps to restore stability in the relationship, beginning with the early return of high commissioners to each other's capitals.

<><><>**Bhupendra/1700 HRS**

**GAURAV EP-I**
**26.06.2025**
**VAISHNAW - TRAIN**

Union Minister Jyotiraditya Scindia, along with Madhya Pradesh Chief Minister Mohan Yadav today flagged off Gwalior- Bengaluru express train. The train will run from Gwalior on every Friday and from Bengaluru on Sunday. The regular service will begin from Bengaluru on 29th June and Gwalior on 4th July.

Addressing the event through video conferencing, Railways Minister Ashwini Vaishnaw said that with the launch of this train, the people of Gwalior, Guna and Bhopal will get a lot of benefits. Mr Vaishnaw highlighted that Prime Minister Narendra Modi has taken several initiatives for the development of railways in Madhya Pradesh. He said, ten years ago, the railway budget of Madhya Pradesh was 632 crore rupees, which has increased to 14 thousand 745 crore rupees. Mr Vaishnaw said two thousand 651 kilometers of new tracks have been built in the last eleven years, which is more than the total rail network of Denmark.

**(Byte - Ashwini Vaishnaw) IN MAIL**

<><>**DIPENDRA/1800 HRS**

**KAH DP-I 26.06.2025**
**DAY IMD - WEATHER**

The India Meteorological Department (IMD) has said that monsoon will cover the remaining parts of North Rajasthan, Punjab, Haryana and Delhi in the next three to four days. According to IMD, Kerala and South interior Karnataka will witness heavy rainfall and accordingly a red colour warning has been issued. Talking to Akashvani News, IMD Senior Scientist R K Jenamani said that active monsoon conditions are entering in Madhya Pradesh, Gujarat and East Rajasthan. He added that Jammu-Kashmir, Himachal Pradesh and Uttarakhand will witness heavy rainfall in next 2-3 days.

**(S/B- R K JENAMANI- GNR MAIL)**

<><>**AMAN/1348**

**KAH DP-I**
**26.06.2025**
**SHAH - HINDI LANGUAGE**

Union Home Minister Amit Shah has said that Hindi is companion of other Indian languages and it must not be considered a rival to other languages. He said that language is not just a medium of communication but the soul of a nation. Addressing the golden jubilee of the official language department in New Delhi, Mr Shah stressed the need to keep languages alive and flourishing. He said, the administration must function in the language spoken by the people. Mr Shah said, until a person takes pride in his language, does not express himself in his language, he cannot be freefrom the mentality of slavery. The Minister said, JEE, NEET and CUET, are now being taken in 13 languages. Mr Shah said, today 95 per cent of the candidates are giving the constable exam in their mother tongue.

(**Byte - Amit Shah)**
https://x.com/ANI/status/1938146556080759057

**<><>DIPENDRA/1342**

**GAURAV:NIR EP-I**
**26.06.2025**
**SHIVRAJ SINGH-INDORE**

The Union Agriculture and Farmers Welfare Minister Shivraj Singh Chouhan today started the series of cropwise -statewise meetings from the Soybean Institute in Indore. The Union minister participated in a review meeting and workshop organized in connection with soybean production at the National Soybean Research Institute of the Indian Council of Agricultural Research in Indore. Agriculture Ministers of Rajasthan, Maharashtra and Madhya Pradesh and senior officials of various states were present in the meeting. Discussions on soybean production and its quality in the country are going on in the workshop.
Taking forward the experiences of the recently run 'Vikasit Krishi Sankalp Abhiyan', the Union Agriculture Minister has decided to organize special meetings on major crops. In the coming days, meetings will be organized in various states on the basis of priority.

**<><>SANJEEV SHARMA/ BHOPAL/MAIL/1523 HRS**

**GAURAV** **EP-I**
**26.06.2025**
**GADKARI TOLL TAX**

Road Transport and Highways Minister Nitin Gadkari has rejected media reports about imposing toll tax on two-wheelers. In a social media post, Mr Gadkari said, no such decision is proposed. The Minister said, complete exemption on toll for two-wheelers will continue. He said, some media houses are spreading misleading news about imposing toll tax on two-wheelers. Mr Gadkari condemned it saying that creating sensation by spreading misleading news without knowing the truth is not a sign of healthy journalism.

**<><>ANUPAM/1557 HRS**